వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జనవరి 22, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నాసా నుంచి సునీతా విలియమ్స్ రిటైర్



వాషింగ్టన్: అంతరిక్ష పరిశోధనలో చెరగని ముద్రవేసిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ తన సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికారు. నాసాలో 27 ఏండ్లపాటు అసాధారణ సేవలు అందించిన ఆమె, గత ఏడాది డిసెంబర్ 27న పదవీ విరమణ చేశారు. ఈ విషయాన్ని నాసా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. వ్యోమగామిగా పలుమార్లు రోదసిలోకి వెళ్లిన ఆమె.. 608 రోజులపాటు అంతరిక్షంలో గడిపి రికార్డ్ సృష్టించారు.



# కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాల రద్దే: కేటీఆర్

- మున్సిపల్ ఎన్నికల్లో హస్తం పార్టీని ఓడించాలని పిలుపు..
- జిల్లాల ఎత్తివేతపై హెచ్చరిక
- కాంగ్రెస్ హామీల మోసాలే ప్రధాన ప్రచార అంశం..
- మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్‌కు మెజారిటీపై ధీమా
- దావోస్ ఒప్పందాలపై సీఎం తీరుపై ప్రశ్నలు..
- తెలంగాణభవన్‌లో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్

హైదరాబాద్, జనవరి 22: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే జిల్లాలను ఎత్తివేయడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీని ఓడించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణభవన్‌లో మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్ సీట్లు గెలుచుకుందని కేటీఆర్ గుర్తుచేశారు. అదే ధోరణిలో మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ సీట్లు తమ పార్టీనే గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అధినేత కేసీఆర్ లేదా తాను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. స్థానిక నేతల ఆధ్వర్యంలోనే ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ సాధించిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ హామీల మోసాలే మున్సిపల్ ఎన్నికల్లో తమ ప్రధాన అస్త్రమని పేర్కొన్నారు. దావోస్ పర్యటనపై కూడా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. గ్రీన్‌కో యాజమాన్యాన్ని 'ఈకో దోషులు'గా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు, అదే సంస్థతో సీఎం దావోస్‌లో చర్చలు జరపడంపై వివరణ

(మిగతా 2వ పేజీలో)

## దావోస్‌లో తెలంగాణకు

# పెట్టుబడుల వర్షం

- ప్రపంచ ఆర్థిక వేదికలో రెండో రోజు కీలక ఒప్పందాలు
- రాష్ట్రంలో పరిశ్రమలు, ఇంధనం, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు
- సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఎంఓయూలు
- స్టీల్, విద్యుత్, బ్యూటీ-టెక్, ఏవియేషన్ రంగాల్లో విస్తరణ
- వేలాది ఉద్యోగాలకు అవకాశం.. తెలంగాణ రైజింగ్ వ్యూహానికి బలమైన మద్దతు

హైదరాబాద్, జనవరి 22 : దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం రెండో రోజు భారీ విజయాన్ని సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం వివిధ అంతర్జాతీయ సంస్థలతో కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని రాష్ట్రానికి గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించింది. పరిశ్రమలు, విద్యుత్, సాంకేతిక రంగాల్లో విస్తరణకు దోహదపడే ఈ ఒప్పందాలతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశలు తెరుచుకున్నాయి. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన రష్మి గ్రూప్ తెలంగాణలో భారీ స్థాయిలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. తెలంగాణ రైజింగ్ బృందంతో జరిగిన చర్చల్లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, ముడిసరుకు సరఫరా,


(మిగతా 2వ పేజీలో)



## ఎమ్మెల్యేపై దాడి వార్తల్లో నిజం లేదు: ఎంపీ మల్లు రవి



- విజయుడుతో కలిసి కార్యక్రమాలు నిర్వహించాం
- ఉద్దేశపూర్వకంగా వార్తలు సృష్టిస్తున్నారని ఆరోపణ
- ఇద్దరం అన్నదమ్ముల్లా కలిసి పనిచేస్తున్నాం
- రాజకీయ ప్రయోజనాల కోసమే వివాదం అంటూ వివరణ



## మున్సిపల్ ఎన్నికల ముందు కీలక బదిలీలు

- తెలంగాణవ్యాప్తంగా 40 మంది కమిషనర్ల మార్పు
- జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కొత్త బాధ్యతలు
- వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు
- ఆలస్యం చేస్తే క్రమశిక్షణ చర్యల హెచ్చరిక

## సస్పెండైన అదనపు కలెక్టర్ ఇంట్లో సోదాలు.. కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు గుర్తింపు

- గత నెలలో రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వెంకట్ రెడ్డి
- ఖరీదైన విల్లా, లక్షల విలువచేసే ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూమి గుర్తింపు
- రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తింపు



## నైని టెండర్ల వెనుక మంత్రుల వాటాల పంచాయితీ: కిషన్‌రెడ్డి

- రాష్ట్ర మంత్రుల మధ్య విభేదాలే వివాదానికి మూలం
- సింగరేణిలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తుకు కేంద్రం సిద్ధం
- సైట్ విజిట్ నిబంధన అవినీతికి మార్గం వేసిందన్న ఆరోపణ
- సింగరేణిని కేంద్రానికి అప్పగిస్తే స్వీకరిస్తామన్న ప్రకటన



హైదరాబాద్, జనవరి 21: రాష్ట్ర మంత్రుల మధ్య వాటాల పంపిణీపై తలెత్తిన పంచాయితీ కారణంగానే నైని టెండర్ల వివాదం బయటకు వచ్చిందని కేంద్ర మంత్రి జీ. కిషన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే నైని టెండర్లతో పాటు సింగరేణిలో చోటుచేసుకున్న అన్ని అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. నైని టెండర్ల వివాదం నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు బంగారు బాతులా వాడుకుంటోందని విమర్శించారు. సంస్థను పూర్తిగా విధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సంపూర్ణ ప్రక్షాళన అవసరమని పేర్కొన్నారు. త్వరలోనే కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శితో

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం: కవిత

### విచారణపై న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని వ్యాఖ్య

- బీసీలకు 42% రిజర్వేషన్ల అంశం నుంచి దృష్టి మళ్లించే యత్నమని ఆరోపణ
- మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి పోటీకి దూరం
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలకు మద్దతు ప్రకటింపు
- సికింద్రాబాద్ జిల్లా అంశంపై బీఆర్ఎస్ తీరుపై విమర్శ
- తెలంగాణ ఉద్యమ నేత ముచ్చర్ల సత్యనారాయణకు నివాళులు

హైదరాబాద్, జనవరి 21: రాష్ట్రంలో జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ విచారణ మొత్తం ఒక పెద్ద డ్రామా అని, గుంపు మేస్త్రీ,

(మిగతా 2వ పేజీలో)

## భద్రత కోసమే గ్రీన్‌లాండ్ నియంత్రణ కోరుతున్నాం: ట్రంప్

- ఖనిజాల కోసం కాదని స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు
- డెన్మార్క్ నుంచి స్వాధీనం అంశంపై నాటో అనుమతి కోరిక
- బలప్రయోగానికి తాను సిద్ధంగా లేనని దావోస్‌లో ప్రకటన
- అమెరికాచైనారష్యా మధ్య వ్యూహాత్మక ప్రాంతమని వ్యాఖ్య
- నాటో, ఐరాస పనితీరుపై తీవ్ర విమర్శలు
- ప్రపంచ యుద్ధాలను తానే అడ్డుకున్నానని దావా



వాషింగ్టన్, దావోస్: తమ దేశ భద్రత కోసమే గ్రీన్‌లాండ్‌ను యాజమాన్య హక్కుతో సహా తమ ఆధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి బలప్రయోగం చేయబోమని, డెన్మార్క్ నుంచి గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు నాటో అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు. విస్తరణవాదాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేయరాదని తేల్చిచెప్పారు. రెండో విడత అధ్యక్ష పదవీకాలం పూర్తై ఏడాది అయిన సందర్భంగా శ్వేతసౌధంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. ఆ తర్వాత దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ప్రత్యేకంగా ప్రసంగించారు. రెండు సందర్భాల్లోనూ గ్రీన్‌లాండ్ అంశాన్ని ప్రస్తావించారు. నాటోను కూడా సంతృప్తిపరిచేలా, తమకూ ఆమోదయోగ్యంగా ఈ అంశానికి పరిష్కారం దొరకాలని ఆకాంక్షించారు. "ప్రపంచ భద్రత కోసం మేం ఒక చిన్న 'ఐస్ ముక్క'నే అడుగుతున్నాం. నాటో దానికి అంగీకరిస్తే మేం సంతోషిస్తాం. అంగీకరించకపోతే ఆ విషయాన్ని గుర్తుంచుకుంటాం. బలాన్ని ప్రయోగించకపోతే ఏదీ దక్కకపోవచ్చు. అయినా నేను బలప్రయోగం చేయను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గ్రీన్‌లాండ్ అనేది భూమి కాదని, ఒక భారీ మంచు

(మిగతా 2వ పేజీలో)

# దావోస్‌లో తెలంగాణకు పెట్టుబడుల వర్షం

ప్రభుత్వ సహకారంపై అవగాహన కుదిరింది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల దిశగా తెలంగాణ మరో ముందడుగు వేసింది. స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ రాష్ట్రంలో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంతో పాటు నెట్-జీరో లక్ష్యాల సాధనకు దోహదం చేయనుంది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సంస్థ ప్రతినిధులతో సవివరంగా చర్చించారు. సౌందర్య రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న లోరియల్ సంస్థ హైదరాబాద్‌లో తన తొలి గ్లోబల్ బ్యూటీ-టెక్ టెక్నాలజీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కేంద్రం ద్వారా డిజిటల్, ఏఐ ఆధారిత సౌందర్య పరిష్కారాల అభివృద్ధికి తెలంగాణ కేంద్రబిందువుగా మారనుంది. స్థానిక ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం పేర్కొంది. విమానయాన రంగంలో పేరొందిన అమెరికన్ సంస్థ 'సర్గాడ్' తెలంగాణలో విమానాల నిర్వహణ, మరమ్మతులు, పునరుద్ధరణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. కొత్త విమానాశ్రయాల అభివృద్ధి ప్రణాళికల నేపథ్యంలో ఈ పెట్టుబడి రాష్ట్రానికి వ్యూహాత్మకంగా కీలకంగా మారనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా అనుబంధ పరిశ్రమలకు కూడా ఊతం లభించనుంది. ఇదే సదస్సులో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్ సంస్థ తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్లను విస్తరించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. అలాగే కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల అభివృద్ధిపై అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో ఉన్న ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని విస్తరించేందుకు పెట్టుబడులపై చర్చలు జరిగాయి. ఈ పెట్టుబడులన్నీ కలిసి తెలంగాణను పరిశ్రమలు, సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందంజలో నిలిపేలా చేయనున్నాయని



ప్రభుత్వం భావిస్తోంది. దావోస్ సదస్సు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని సంస్థలతో చర్చలు జరిపి అదనపు పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ రైజింగ్ బృందం ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

# ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం: కవిత



గుంటనక్క కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ విచారణతో తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని స్పష్టం చేశారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమనేత, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కవిత నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయితీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై ప్రశ్నలు తలెత్తకుండా ఉండేందుకే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో గుంపు మేస్త్రీ, గుంటనక్క ఇద్దరూ కలిసే పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే ఈ డ్రామా వెనుక ఉన్న అసలు ఉద్దేశమన్నారు. ప్రభుత్వమే పరిష్కరించాల్సిన అంశాలను పక్కనపెట్టి, వివాదాల ద్వారా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా రూపుదిద్దుకోలేదని కవిత తెలిపారు. ఈ కారణంగానే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా పోటీ చేయడం లేదన్నారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువత, మహిళల్లో ఎవరైనా తమను సంప్రదిస్తే పూర్తి మద్దతు అందిస్తామని చెప్పారు. అవసరమైతే తాను, జాగృతి నాయకులు స్వయంగా ఎన్నికల ప్రచారం చేస్తారని వెల్లడించారు. సికింద్రాబాద్ జిల్లా అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై కూడా కవిత స్పందించారు. అధికారంలో ఉన్న పదేళ్లలో సికింద్రాబాద్ జిల్లా కావాలని అడిగిన వారిని అణిచివేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే ఒక జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెట్టాలని సూచించారు. బీసీ కులాలు, ఉపకులాలకు అన్యాయం జరగకుండా జాగృతి తరఫున సమాచారం సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామని కవిత తెలిపారు. ఇది ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ, ప్రస్తుత పాలకులపై తనకు నమ్మకం లేదన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు వేగంగా సాగుతోందని, జాగృతి ఒకరోజు తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. సింగరేణి అంశంపై మాట్లాడుతూ.. సైట్ విజిటింగ్ సర్టిఫికేట్ విధానం ఎప్పటినుంచో ఉన్నదేనని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా మార్చి కొందరికే టెండర్లు కట్టబెడుతోందని ఆరోపించారు.

# భద్రత కోసమే గ్రీన్‌లాండ్ నియంత్రణ కోరుతున్నాం: ట్రంప్



భూభాగమని పేర్కొన్నారు. అమెరికా, చైనా, రష్యా మధ్య ఉండటమే దాని వ్యూహాత్మక ప్రాధాన్యతకు కారణమని, ఖనిజ సంపద కోసమే కాదు అని వివరించారు. డెన్మార్క్‌తో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని ట్రంప్ సూచించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా డెన్మార్క్‌ను రక్షించినా, ఆ దేశం కృతజ్ఞత చూపలేదని విమర్శించారు. ఐరోపా అభివృద్ధి చెందాలని తాను కోరుకుంటున్నానని, కానీ అది సరైన దిశలో సాగడం లేదన్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో తవ్వకాలు చేయడం సులభం కాదని, కొన్ని వందల అడుగుల లోతు వరకు మంచును తొలగించాల్సి ఉంటుందని ట్రంప్ తెలిపారు. భద్రత పరంగా గ్రీన్‌లాండ్ ఉత్తర అమెరికా భూభాగానికి అనుబంధమేనని వ్యాఖ్యానించారు. ప్రసంగాన్ని "చాలామంది మిత్రులకు, కొందరు శత్రువులకు అభివాదం" అంటూ ప్రారంభించారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దశకు చేరుకున్నామని చెప్పారు. తన బదులు జో బైడెన్ లేదా కమలాహారిస్ అధ్యక్షులుగా కొనసాగి ఉంటే ఇప్పటికే మూడో ప్రపంచ యుద్ధం వచ్చి ఉండేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చైనాలో ఎక్కడా గాలిమరలు కనిపించవని, ఐరోపాకు మాత్రం అవివేకంగా వాటిని అమ్మి చైనా లాభపడుతోందని విమర్శించారు. అన్ని దేశాలతో కలిసి పనిచేయాలన్నదే తన ఉద్దేశమని, ఏ దేశాన్ని నాశనం చేయాలన్న ఆలోచన తనకు లేదన్నారు. శ్వేతసౌధంలో మరోసారి మాట్లాడిన ట్రంప్.. తాను చేపట్టిన చర్యలపై దేవుడే గర్విస్తాడని వ్యాఖ్యానించారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య అణుయుద్ధాన్ని తానే అడ్డుకున్నానని, దాంతో కోట్లాది మంది ప్రాణాలు కాపాడినట్లు చెప్పారు. పది నెలల్లో ఎనిమిది యుద్ధాలను ఆపానని పేర్కొన్నారు. నోబెల్ బహుమతి విషయంలో నార్వే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తనకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. నాటో కూటమిలోని దేశాలు అమెరికాతో న్యాయంగా వ్యవహరించడం లేదని ట్రంప్ విమర్శించారు. "నాటో కోసం నేను చేసినంత పని మరెవ్వరూ చేయలేదు. అవసరమైతే మేం వారికి అండగా నిలుస్తాం. కానీ మాకు అవసరం వచ్చినప్పుడు వారు నిలుస్తారా అనే సందేహం ఉంది" అని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ శాంతి భద్రతల విషయంలో ఐక్యరాజ్యసమితి ఘోరంగా విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. గాజా యుద్ధాన్ని ముగించడానికి ప్రత్యేకమైన వ్యవస్థ అవసరమైందన్నారు. ఐరాస సామర్థ్యానికి తగ్గట్టుగా పనిచేయడం లేదని, అయినా అది కొనసాగాల్సిందేనని వ్యాఖ్యానించారు. ట్రంప్ పాలనలో 365 రోజులు 365 విజయాలు సాధించామని శ్వేతసౌధం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.



## సస్పెండైన అదనపు కలెక్టర్ ఇంట్లో సోదాలు.. కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు గుర్తింపు

**గత నెలలో రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకీ చిక్కిన వెంకట్ రెడ్డి**

**ఖరీదైన విల్లా, లక్షల విలువ చేసే ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూమి గుర్తింపు**

**రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తింపు**

పాఠశాల అనుమతికి సంబంధించి గత ఏడాది డిసెంబర్‌లో రూ.60 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి పట్టుబడి, సస్పెన్షన్‌కు గురైన హన్మకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు ఈరోజు సోదాలు నిర్వహించారు. ఆయన ఇల్లుతో సహా మొత్తం ఏడు చోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు భారీగా ఆస్తులను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.7.69 కోట్లు ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సోదాల్లో సుమారు 4.65 కోట్లు విలువైన విల్లాతో పాటు ఒక ఫ్లాట్‌ను గుర్తించారు. అలాగే, రూ.60 లక్షల విలువ చేసే ఒక దుకాణం, రూ.65 లక్షల విలువైన ఎనిమిది ఓపెన్ ప్లాట్లు, 14.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే కాకుండా, రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్, 297 గ్రాముల బంగారు ఆభరణాలను కూడా గుర్తించారు.

# మున్సిపల్ ఎన్నికల ముందు కీలక బదిలీలు

**తెలంగాణవ్యాప్తంగా 40 మంది కమిషనర్ల మార్పు**

**జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కొత్త బాధ్యతలు**

**వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు**

**ఆలస్యం చేస్తే క్రమశిక్షణ చర్యల హెచ్చరిక**




హైదరాబాద్, జనవరి 21: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున బదిలీలు జరిగాయి. జీహెచ్ఎంసీలో పలువురు కమిషనర్లు, మేనేజర్లకు కొత్త బాధ్యతలను అప్పగించింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి, భైంసా తదితర పట్టణాల్లో కమిషనర్ల మార్పులు చోటుచేసుకున్నాయి. మున్సిపల్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కొత్త పోస్టింగ్‌లకు రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. విధుల్లో చేరడంలో ఆలస్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్లతో పాటు పరిపాలనా అవసరాల మేరకు ఈ మార్పులు జరిగాయని అధికారులు వెల్లడించారు. ఎన్నికల ముందు మున్సిపల్ వ్యవస్థలో కీలక స్థానాల్లో కొత్త అధికారులను నియమించడం ద్వారా పరిపాలనపై పట్టు సాధించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

**ముఖ్యమైన బదిలీలు ఇలా**

రాజేష్ కుమార్ ప్రమోషన్‌తో జీహెచ్ఎంసీకి
టి.ఎస్.వి.ఎన్. త్రిలేశ్వరరావు CÊDMA హెడ్ ఆఫీస్
బి. సత్యనారాయణ రెడ్డి ప్రమోషన్‌తో జీహెచ్ఎంసీకి
ఆర్. వెంకట గోపాల్ గజ్వేల్ మున్సిపల్ కమిషనర్
ఉమా మహేశ్వర రావు ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్
పి. రామాంజుల రెడ్డి మహబూబ్‌నగర్ కార్పొరేషన్
బి. తిరుపతి కాగజ్‌నగర్ కమిషనర్ (ప్రమోషన్)
చ. నాగరాజు నేరెడ్‌చర్ల మున్సిపల్ కమిషనర్
వై. సుదర్శన్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్
సి.వి.ఎన్. రాజు రామగుండం కార్పొరేషన్ సెక్రటరీ
కె. సమ్మయ్య సచివాలయానికి రిపాట్రియేషన్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాల రద్దే: కేటీఆర్



ఇవ్వాలన్నారు. ఇవి పెట్టుబడి ఒప్పందాలా లేక లోలోపల జరుగుతున్న డీల్సా అని ప్రశ్నించారు. అలాగే దావోస్‌లో ఏపీ బీజేపీ ఎంపీతో పాటు పలువురు మంత్రులతో సీఎం చర్చలు జరపడం ఏ విషయానికి సంకేతమో చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఫ్యూచర్ సిటీ'గా ప్రచారం చేస్తున్న ప్రాజెక్ట్‌కు భవిష్యత్తే లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సీఎం స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరారు. అదేవిధంగా సింగరేణి స్కామ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని కేటీఆర్ తెలిపారు. స్థానిక సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నైని టెండర్ల వెనుక మంత్రుల వాటాల పంచాయితీ: కిషన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయిస్తానని కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తే, దాన్ని స్వీకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన అవినీతికి బాటలు వేసిందని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా బొగ్గు టెండర్లలో ఈ తరహా నిబంధన ఎక్కడా లేదని స్పష్టంచేశారు. సర్కారు పెద్దల ఒత్తిడి కారణంగానే ఈ నిబంధనను అమలు చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేపై దాడి వార్తల్లో నిజం లేదు: ఎంపీ మల్లు రవి

**విజయుడుతో కలిసి కార్యక్రమాలు నిర్వహించాం**

**ఉద్దేశపూర్వకంగా వార్తలు సృష్టిస్తున్నారని ఆరోపణ**

**ఇద్దరం అన్నదమ్ముల్లా కలిసి పనిచేస్తున్నాం**

**రాజకీయ ప్రయోజనాల కోసమే వివాదం అంటూ వివరణ**

ఢిల్లీ, జనవరి 21: తాను ఎమ్మెల్యే విజయుడుపై దాడి చేశారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. కొందరు కావాలని రాజకీయ ప్రయోజనాల కోసం ఈ తరహా ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను, ఎమ్మెల్యే విజయుడు ఇద్దరం సోదరుల్లా కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. అల్లాపూర్‌లో ఇటీవల జరిగిన కొన్ని శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే విజయుడితో కలిసి పాల్గొన్నామని మల్లు రవి తెలిపారు. అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌ను పాటిస్తూ నిర్వహించామని చెప్పారు. ఎమ్మెల్యేపై దాడి చేయాలనే ఉద్దేశ్యం తనకు ఎప్పుడూ లేదని స్పష్టం చేశారు. తాను, ఎమ్మెల్యే ఇద్దరూ దళితులమని, ప్రజల సంక్షేమం కోసమే రాజకీయాల్లో ఉన్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ఆరోపణలు రావడం దురదృష్టకరమన్నారు. ఎల్లుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా ఇద్దరం కలిసి పాల్గొనబోతున్నామని వెల్లడించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే విజయుడు తనకు ఫోన్ చేసి, టెలివిజన్‌లో వస్తున్న వార్తలకు తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారని మల్లు రవి తెలిపారు. ప్రజలు తనను విశ్వసించి ఎంపీగా గెలిపించారని, తాను ఎప్పుడూ అప్రజాస్వామ్యంగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే విజయుడితో తనకు ఎలాంటి విభేదాలు లేవని, కలిసి ముందుకు సాగుతామని చెప్పారు.



## కాంగ్రెస్ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఎలా అనుమతిస్తారు?: జీవన్ రెడ్డి ఆగ్రహం

**బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు సంజయ్ అఫిడవిట్ ఇచ్చారన్న జీవన్ రెడ్డి**

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవమానాలు ఎదుర్కొన్నామన్న జీవన్ రెడ్డి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే సమీక్షకు వస్తే కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలని నిలదీత**

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పాల్గొనడంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సమీక్షలో ఎలా పాల్గొంటారని ఆయన ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి విజయం సాధించిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పక్షాన కొనసాగుతుండడం తెలిసిందే. ఈరోజు గాంధీ భవన్‌లో నియోజకవర్గ సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్ పాల్గొనడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలోనే జీవన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేని కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు సంజయ్ అఫిడవిట్ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో తాము ఆ పార్టీ నుంచి అవమానాలను ఎదుర్కొన్నామని, అలాంటి పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేను తమ పక్కన కూర్చోబెట్టడం సరికాదని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్‌పై పోరాటం చేశామని, ఇప్పుడు పోరాటం చేసిన వారినే గాంధీ భవన్‌కు రానిస్తే కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలని నిలదీశారు. సమీక్ష సమావేశానికి సంజయ్ రావడం జీర్ణించుకోలేక తాను పీసీసీకి క్షమాపణలు చెప్పి గాంధీ భవన్ నుంచి బయటకు వచ్చానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడిన వారిని చులకనగా చూసే పరిస్థితి వస్తుందని తాము ఊహించలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశం పార్టీ విధానానికి, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ ఆలోచనలకు భిన్నంగా జరుగుతోందని అన్నారు. రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఈ సమీక్ష సమావేశం ఉందని మండిపడ్డారు. నాలుగు దశాబ్దాలుగా తాను పార్టీలో ఉన్నానని, ఎన్నో కష్టాలను భరించానని తెలిపారు. కాంగ్రెస్ తన పార్టీయేనని, కేవలం ఈ రోజు సమీక్ష సమావేశం నుంచి మాత్రమే వెళ్లిపోతున్నానని తెలిపారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి ఆపరేషన్లు

## వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో నెల రోజుల అవగాహన కార్యక్రమం

నాచారం (వాయిస్ టుడే):డ్రైవర్లలో మెరుగైన కంటి దృష్టి ద్వారా రోడ్డు భద్రతను పెంపొందించాలనే లక్ష్యంతో దేశంలో ప్రముఖ కంటి సంరక్షణ సంస్థ వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన కంటి దృష్టి అత్యంత కీలకమని, దృష్టి లోపాల వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు గణనీయంగా పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం జనవరి 11 నుంచి ఫిబ్రవరి 11 వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా భారీ వాహన డ్రైవర్లు, బస్సు, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు, కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నారు. ముందస్తుగా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు స్పష్టం చేశారు.




వాసన్ ఐ కేర్ వైద్య బృందం మాట్లాడుతూ, డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం వల్ల తమ భద్రతతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరని తెలిపారు. అలాగే డ్రైవింగ్ సమయంలో మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరమని, రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డ్రైవర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్, డాక్టర్ మయూరి బత్తుల, డాక్టర్ ఎస్.వి. ఫాతిమ షాజియా, డాక్టర్ నిఖిల పాల్గొని డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ అధికారి యాదయ్య డ్రైవర్ల కోసం రూపొందించిన 'డ్రైవర్ దృష్టి ప్రివిలేజ్ కార్డులను' అధికారికంగా ప్రారంభించారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి

### బిఆర్‌యస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 21(వాయిస్ టుడే): 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట పై కొలువున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 55వ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను బిఆర్‌యస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈనెల 22 అనగా రేపటి నుంచి మూడు రోజుల పాటు అద్వితీయంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయడంతో పాటు స్వామివారి కృపాకటాక్షాలు పొందాలన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల బ్రహ్మోత్సవాలలో భాగంగా 23న నిర్వహించనున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ప్రాణాలకు రక్షణ కవచం

### సైబరాబాద్ పోలీసుల మానవీయ ముందస్తు చర్య

శేరిలింగంపల్లి, జనవరి 21(వాయిస్ టుడే): సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్నవారి ప్రాణాల రక్షణే లక్ష్యంగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీసులు మరోసారి బాధ్యతాయుతమైన, మానవీయ పోలీసింగ్?కు ఉదాహరణగా నిలిచారు. ఇటీవల మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో హిట్ అండ్ రన్ ఘటనలు నమోదవుతున్న పరిస్థితిని గమనించిన పోలీసులు, ఫుట్?పాత్?లపై నిద్రిస్తున్న భిక్షాటనదారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని ముందే అంచనా వేసి, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడంకంటే ముందే నివారించాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్రివెంటివ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్?ను మియాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్?స్పెక్టర్ శివప్రసాద్ పర్యవేక్షణలో మియాపూర్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించి, ఉదయం వేళల్లో ఫుట్‌పాత్‌లపై నివసిస్తూ నిద్రిస్తున్న భిక్షాటనదారులను గుర్తించి వారి భద్రత, సంక్షేమాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలేటి అటమ్ వరల్డ్ ఆశ్రమానికి సురక్షితంగా తరలించారు. మొత్తం 22 మంది భిక్షాటన చేసేవారిని ఆశ్రమానికి చేర్చి, వారికి తాత్కాలిక నివాసం, ఆహారం, సంరక్షణ లభించేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాత్రి వేళల్లో వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా ఫుట్?పాత్?లపై నిద్రిస్తున్న నిరాశ్రయుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. పోలీసులంటే కేవలం శాంతి భద్రతల వరకే పరిమితం కాదంటూ.. ప్రజల ప్రాణాల పట్ల పోలీస్ శాఖకు ఉన్న బాధ్యత, మానవీయ దృక్పథం, ముందస్తు ఆలోచనకు నిదర్శనంగా నిలుస్తోందని, ఇన్?స్పెక్టర్ శివప్రసాద్?తో పాటు మియాపూర్ పోలీస్ సిబ్బంది చూపిన చొరవను స్థానిక ప్రజలు, వాహనదారులు, పౌరులు ప్రశంసిస్తున్నారు.

## గన్ ఫౌండ్రిలో నూతన వ్యాపారానికి శ్రీకారం

**హనుమాన్ టెకిడిలో నూతన జెఎస్‌ర్ హెయిర్ సెలూన్**

**ప్రారంభించిన బిఆర్‌యస్ ఇంచార్జి ఆర్.వి. మహేందర్ కుమార్**



హైదరాబాద్, జనవరి 21(వాయిస్ టుడే): మహా నగరంలోని ప్రతిష్టాత్మక అభివృద్ధి బాట గోషామహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రి డివిజన్‌లో జెఎస్‌ర్ హెయిర్ సెలూన్‌ను బిఆర్‌యస్ ఇంచార్జి ఆర్.వి. మహేందర్ కుమార్ ప్రారంభం. యువత ఉద్యోగం పరంగానే కాకుండ వ్యాపారాలకు ప్రోత్సాహంతో స్వయం ఉపాధిగా మార్గదర్శకంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరామ్, జగదీష్ గుప్తా, రాజన్, కె.కె.సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత...


### సైబరాబాద్ ట్రాఫిక్ డీసీసీ సాయిమనోహార్



శేరిలింగంపల్లీ, జనవరి 21(వాయిస్ టుడే): వాహన చోధకులు రహదారి నియమ నిబంధనాలు పాటిస్తూ నిదానమే ప్రధానంగా ముందుకు సాగాలని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సాయిమనోహార్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆరైవ్ ఆలైవ్‌లో భాగంగా అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని బుధవారం మాదాపూర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఒక క్షణం నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందన్నారు. వాహన దారులు ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధిక వేగం, ఒవర్?టేకింగ్, డ్రైవ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మ్?ట్, సీట్?బెల్ట్, వాడకం ప్రాణ రక్షణకు కవచం లాంటివని..వీటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను అతిక్రమించకుండా, కుటుంబాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హన్మంత్?రావు, ఏసీపీ చంద్రశేఖర్?రెడ్డితోపాటు వివిధ పోలీస్ ట్రాఫీక్ స్టేషన్?లకు చెందిన ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఫీజు, రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల ఎప్పుడు?

### ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ



సికింద్రాబాద్, జనవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): పెండింగ్‌లో ఉన్న ఫీజు, రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇంకెప్పుడు విడుదల చేస్తారని ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేస్తామని, ప్రతి విద్యార్థికి స్కాలర్?షిప్ ఇస్తామని చెప్పి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ పేద, మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి కి మెస్సీతో ఫుట్‌బాల్ ఆడటానికి డబ్బులు ఉంటాయి కానీ, ఫీజు రీయింబర్స్?మెంట్ విడుదల చేయడానికి డబ్బులు ఉండవా అని ఏబీవీపీ ప్రశ్నిస్తుందన్నారు. బకాయిల కారణంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలల పరిస్థితి కూడా అగమ్యగోచరంగా మారిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దాదాపు 9000 కోట్లు తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలు ఉండటం సిగ్గుచేటనీ అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు సంజీవని లాగా ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందనీ అన్నారు. వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలనీ, లేని పక్షంలో రాష్ట్రంలో మరో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు.



## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం

నాచారం (వాయిస్ టుడే):వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాలాపేట్ లోని శాంతినగర్ రామాలయంలో వాసవిమాత కు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి, వాసవి చరిత్రను పఠించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షుడు నేతి రాములు గుప్తా, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేష్ గుప్తా, కోశాధికారి చిదిరే వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీలా రమేష్, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఇంగు వీణ, అధ్యక్షురాలు ఉప్పల లక్ష్మి, ఉపాధ్యాక్షురాలు మడిపడిగా అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి ఇర్కుల వరలక్ష్మి, కోశాధికారి కోటపల్లి రమ తో పాటు కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## హెల్మెట్ ధరించండి..బాధ్యతగా మెదలండి.!

**మీడియా తో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు.**

**మేడిపల్లి సిఐ ఆర్. గోవింద రెడ్డి.**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 21 : మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ ఆర్. గోవింద రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు మీడియా తో కలసి రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ గోవింద రెడ్డి, మాట్లాడుతూ, ప్రమాదాలు తెలిసి జరుగవని వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ హెల్మెట్స్, సీట్ బెల్ట్స్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రమాదవశాత్తు ఏదైనా జరగడానికి జరుగుతే కుటుంబం చిన్న బిన్నం అవుతుందని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ బాధ్యతగా నడవాలని అన్నారు. మీడియాతో మాట్లాడుతూ, ఏదైనా సమాచారం పబ్లిక్ లో చేరాలన్న ప్రజలకు తెలియాలన్న మీడియా పాత్ర కీలకమని మీరు కూడా ట్రాఫిక్ రూల్స్ బాధ్యతగా పాటిస్తూ ఇతరులకు ఆదర్శవంతులై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతినిత్యం వార్తల రూపకంగా ప్రజలలో చైతన్యం పరుస్తూ అర్రివ్ అలైవ్ రోడ్డు భద్రత సదస్సు అవగాహన కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేస్తారని కోరడం జరిగింది. అనంతరం మీడియా వారందరితో కలిసి ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణయ్య, తిరుపతయ్య, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## 2 లక్షల యాభైవేల రూపాయల ఎల్ ఓ సిని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 21(వాయిస్ టుడే): కావలి సంజీవ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, చౌద శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, నర్సింగరావు, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, దుగ్యాల ప్రసాద్, ఉలిపిశ్యాం, గుమస్తా మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



## గాజుల రామారాం డివిజన్ చిత్తరమ్మ దేవి జాతర ఉత్సవ వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే కెపి వివేకానంద

కుత్బుల్లాపూర్ జనవరి 21( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద వారి ఆధ్వర్యంలో గాజుల రామారాం డివిజన్ చిత్తరమ్మ దేవి 25/1/2026 నాడు జరుగు జాతర ఉత్సవ వాల్ పోస్టర్ ను కుత్బుల్లాపూర్ బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ప్రచురించిన వాల్ పోస్టర్ ను విడుదల జరిగింది. ఈ కార్యక్రమంలో 125 గాజులరామారం డివిజన్ అధ్యక్షులు డి విజయ్ రామిరెడ్డి సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ పరుష శ్రీనివాస్ యాదవ్ అంజన్ గౌడ్ సాయిబాబా అజయ్ ప్రసాద్ గుప్త, గోవర్ధన్ రెడ్డి లక్ష్మణ్ చెట్ల వెంకటేష్ శివ నాయక్ , నవీన్ జునైద్ ,ప్రసాద్ సురేష్ హనుమంతు నాయక్ శంకర్ అఫ్సర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్‌యస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 21( వాయిస్ టుడే): 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపైగల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల కార్యక్రమానికి దేవాలయ ముఖ్య సలహాదారులు ఁ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆహ్వానం మేరకు బిఆర?స్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అచంచలమైన విశ్వాసం, ధైర్యం మరియు ధర్మనిష్ఠతో యమునికే ఎదురు నిలిచి అమరత్వాన్ని పొందిన ఆదర్శ పురుషుడు మార్కండేయుడని, స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు బేతి గోపాల్, ఎర్వ శంకరయ్య, జనార్ధన్, దత్తాత్రేయ, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవి, రాములు, రాజు, రాము, మహేష్, దత్తు, ఎల్లయ్య, రాజకుమార్, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం 22 జనవరి 2026

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు

### టీ పీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్



హైదరాబాద్, జనవరి 21: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ అన్నారు. బుధవారం బర్కత్ పుర లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 138 మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ. 2,780 కోట్లు మంజూరు చేసి అభివృద్ధిలో కొత్త చరిత్రను సృష్టించాడని అన్నారు. గత బిఆర్‌యస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాకముందు గత బిఆర్‌యస్ ప్రభుత్వం పేద ప్రజలకు దొడ్డు బియ్యాన్ని ఇచ్చేదని, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని అంతే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు సోదరులకు రెండు లక్షల రుణమాఫీ, రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా, తెలంగాణ వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, అందించామని అన్నారు. ప్రత్యేకించి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు

### - పోచారం సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి ఉదారత

పెద్దవంగర, జనవరి 22 (వాయిస్ టుడే): భావి భారత పౌరులైన విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోచారం గ్రామ సర్పంచ్ ఎం.వీ. శ్యాంసుందర్ రెడ్డి చాటిచెప్పారు. తన తండ్రి దివంగత లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం, విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేస్తూ ఆయన తన దాతృత్వాన్ని ప్రదర్శించారు.

**ప్రేమతో కూడిన పంపిణీ**

బుధవారం పోచారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి - రజిత దంపతులు రూ. 20 వేల విలువైన షూస్, పెన్నులు, మరియు పెన్సిళ్లను సుమారు 40 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ వస్తువులను సర్పంచ్ తల్లి కమలాదేవి స్వయంగా విద్యార్థులకు పంపిణీ చేయడం విశేషం.

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతం..**

ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం అందించే వసతులతో పాటు శ్యాంసుందర్ రెడ్డి వంటి దాతల సహకారం ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు సీతారామ్ నాయక్, ఉపాధ్యాయుడు మురళి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శోభ, జీపీ కార్యదర్శి మణికుమార్, మరియు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు మల్లికార్జునా చారి తదితరులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికలపై కరీంనగర్ జిల్లా నేతలకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

కరీంనగర్,జనవరి 21(వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని మంత్రి తుమ్మల నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ లు నేతలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ , సిరిసిల్ల ,వేములవాడ, చొప్పదండి , హుస్నాబాద్,హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో పార్టీ సమావేశాలు ఏర్పాటు,నేతల మధ్య సమన్వయం,ప్రభుత్వ పథకాలు ఇంటింటా ప్రజల్లోకి తీసుకెళ్లడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్,కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ,ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కరీంనగర్, సిద్దిపేట ,సిరిసిల్ల జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు సత్తు మల్లేష్ , లింగమూర్తి ,నాగుల సత్యనారాయణ గౌడ్ ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ,సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,కరీంనగర్,సిరిసిల్ల ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్ ,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

### మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను వెంటనే నెరవేర్చాలి...

### తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల సాధన సమితి



సికింద్రాబాద్, జనవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన దివ్యాంగుల 6000 రూ. చేయూత పెన్షన్ చెల్లించాలని, తెలంగాణలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర అధికంగా హక్కుల సాధన సమితి అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్, రాష్ట్ర సెక్రెటరీ భారతి, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఇందిరా పార్క్ ధర్మచౌక్లో వికలాంగుల హక్కుల సాధనకై తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన దివ్యాంగుల సమస్యల పై దృష్టి సాధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు చేయూత పెన్షన్ రూ. 6000 పింఛన్ పెంపు, వృద్ధులకు 4000 పెన్షన్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇతర పొరుగు రాష్ట్రాల మాదిరిగా స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తీవ్ర వైకల్య వ్యక్తులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. కర్ణాటక రాష్ట్ర మాదిరిగా విద్యలో 10%, ప్రయివేటు కంపెనీలో 5% ఉద్యోగాలు, మహారాష్ట్ర రాష్ట్ర మాదిరిగా చట్టం సెక్షన్ 92, పై ప్రత్యేక జీవో ఆదేశాలు జారీ చేయాలన్నారు. సంక్షేమ శాఖ జిల్లాలో స్వతంత్ర అధికార్ల ఏడి ల ఏర్పాటు, ఏపీ సీఎం చంద్రబాబు లాగా ప్రత్యేక వరాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించాలని కోరారు. అన్ని శాఖల్లో 4% ఉద్యోగాల భర్తీ, ప్రమోషన్ లలో కూడా వర్తింపచేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘాల నాయకులు మహమ్మద్ మున్నా, నరసింహ టైగర్, వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలనీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు బుధవారం బ్లూ ఫౌండేషన్, ఎనేబుల్ ఇండియా, క్యాడర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో లాలాపేట్?లోని జయశంకర్ క్రీడామైదానంలో 'సంకల్ప మేళా' నిర్వహించారు. ఈ మేళాకు జీహెచ్?ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకుల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో వారికి సముచిత అవకాశాలు కల్పించాలని సూచించారు. దివ్యాంగుల సాధికారతే సమాజ అభివృద్ధికి మార్గమని ఆమె పేర్కొన్నారు. మేళాలో సుమారు 40 స్వచ్ఛంద సంస్థలు దివ్యాంగులకు అందిస్తున్న సేవలను వివరించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశాయి. పెద్ద ఎత్తున ప్రజలు స్టాళ్లను సందర్శించి, దివ్యాంగుల సంక్షేమానికి అందుబాటులో ఉన్న పథకాలు, సేవలపై అవగాహన పొందారు.ఈ మేళాలో ఎనేబుల్ ఇండియా సీఓఓ మోజెస్ చౌదరి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) డైరెక్టర్ కృష్ణమూర్తి, తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ కె. సైదులు, ఇన్?స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, క్యాడర్ సంస్థ డైరెక్టర్ హరిబాబు, మేనేజర్ మల్లికార్జున్, బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ వి. క్రాంతి కిషోర్, హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ ఉమర్ ఖాన్ పాల్గొని ప్రసంగించారు.



## యాదగిరిగుట్టలో జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత పై అవగాహన

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట : ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్ట యందు చీూా ఖచీ× ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదగిరిగుట్ట పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్ హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అందరూ రోడ్డు భద్రత నియమాలను అనగా హెల్మెట్ ధరించడం , సీటు బెల్టు ఉపయోగించడం మరియు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదూ అని ట్రాఫిక్ నియమాలను సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపల్ మంజుల మేడం మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన?స?స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాంబాబు సార్, మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది శ్రీధర్, మురళీకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం హసాహెల్ , రాజు, కృష్ణయ్య, బలరాం, రమేష్, మహేష్, హైమావతి, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, పద్మ రేఖ, రజిత, యాదగిరి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పద్మశాలి భవనంలో ఈరోజు శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో యాదగిరిగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్ పద్మశాలి జండా ఆవిష్కరణ మరియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు వారు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ స్వామి పద్మశాలీల మూలపురుషుడు వారి వారసులమైన పద్మశాలీలు ఐక్యతతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రధాన కార్యదర్శి దీకొండ.వెంకటేష్ కోశాధికారి మెరుగు.మధుసూదన్ ఉపాధ్యక్షులు మండల. శ్రీనివాస్ ఎర్రగుంట్ల.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులు ఎక్కలదేవి.భాస్కర్, కుసుమ.రాజు, అఖిల భారత పద్మశాలి అన్నసత్రం ప్రధాన కార్యదర్శి రచ్చ.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జ.బలరాం, ధర్మకర్తలు కైరంకొండ.సుధీర్, పుల్గం.చక్రపాణి, భోగ.పురుషోత్తం, పులగం.బిక్షపతి, గుజ్జ.నిర్మల, బొమ్మ.సూర్యనారాయణ, మాజీ కోశాధికారి మార్గం.సుధాకర్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఏక్కలదేవి.నరహరి మాజీ ప్రధాన కార్యదర్శి అంకం.రాజు, మాజీ కోశాధికారి పులగం.బాలరాజు, వాస్తు నిపుణులు రచ్చ.సురేష్ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు గోర్ల.జ్యోతి, గుర్రం.వసంత, భీమనపల్లి.లక్ష్మీనారాయణ, మెరుగు.అనిల్ బాబు, వల్లకాటి.సురేష్, మిరియాల.కృష్ణ, మరియు పట్టణ పద్మశాలి కుల బాంధవులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పద్మశాలి భవనంలో ఈరోజు శ్రీ భక్త మార్కండేయ స్వామివారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో యాదగిరిగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్ గారు, పద్మశాలి జండా ఆవిష్కరణ మరియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు వారు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ స్వామి పద్మశాలీల మూలపురుషుడు వారి వారసులమైన పద్మశాలీలు ఐక్యతతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రధాన కార్యదర్శి దీకొండ.వెంకటేష్ కోశాధికారి మెరుగు.మధుసూదన్ ఉపాధ్యక్షులు మండల.శ్రీనివాస్ ఎర్రగుంట్ల.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులు ఎక్కలదేవి.భాస్కర్, కుసుమ.రాజు, అఖిల భారత పద్మశాలి అన్నసత్రం ప్రధాన కార్యదర్శి రచ్చ.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జ.బలరాం, ధర్మకర్తలు కైరంకొండ.సుధీర్, పుల్గం.చక్రపాణి, భోగ.పురుషోత్తం, పులగం.బిక్షపతి, గుజ్జ.నిర్మల, బొమ్మ.సూర్యనారాయణ, మాజీ కోశాధికారి మార్గం.సుధాకర్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఏక్కలదేవి.నరహరి మాజీ ప్రధాన కార్యదర్శి అంకం.రాజు, మాజీ కోశాధికారి పులగం.బాలరాజు, వాస్తు నిపుణులు రచ్చ.సురేష్ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు గోర్ల.జ్యోతి, గుర్రం.వసంత, భీమనపల్లి.లక్ష్మీనారాయణ, మెరుగు.అనిల్ బాబు, వల్లకాటి.సురేష్, మిరియాల.కృష్ణ, మరియు పట్టణ పద్మశాలి కుల బాంధవులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో పశువైద్య శిబిరం

మాడ్గులపల్లి జనవరి 21(వాయిస్ టుడే): పశుసంవర్ధక శాఖ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తగూడెం గ్రామం లో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరంలో 32 గేదెలకు పలు రకాల వ్యాధులని గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం పద్మ ప్రభాకర్ రెడ్డి ఉపసర్పంచ్ సింగం పరమేష్,పశు వైద్య శాల డాక్టర్ రుద్రాక్షి వినయ్ కుమార్ స్థానిక నాయకులు కొండ జానయ్య, పాడి రైతులు బిక్ష రెడ్డి, శివలింగం, రాజు, హరీష్ రెడ్డి, నరేష్, శంకర్, వెంకన్న, లింగస్వామి, డాక్టర్ సాయిరాం గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ గోపాల మిత్ర రవి, సిబ్బంది రాకేష్, కొత్తగూడెం గ్రామ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఏరియాలో డబ్ల్యూ పి ఎస్ & జి ఏ వార్షికోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 21: కొత్తగూడెం ఏరియాలోని ఆర్సిఓఏ క్లబ్ నందు మంగళవారంన సాయంత్రం 07.00 గంటల నుండి డబ్ల్యూ పిఎస్ ఒ జిఏ జి ఎ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించి, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూౌ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డెపార్ట్మెంటల్ క్రీడలు ఆటలు పరదర్శకంగా విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు డబల్యూపిఎస్ఒజిఏ టీమ్ సభ్యులను అభినందించారు.అనంతరం సేవా సభ్యులకు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస?టు జిఎం జి.వి కోటి రెడ్డి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, తదితరులు పాల్గొన్నారు




# 4 లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ జనవరి24న, సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు దీక్షను, ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

## కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల జె ఏ సి ఐక్యవేదిక పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 21: బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో "సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం" తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రీజియన్ అధ్యక్షుడు మోతుకూరి మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగింది.

ఈ ఐక్యవేదిక సమావేశంలో హెచ్ ఎం ఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి ఆంజనేయులు,తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రీజియన్ కార్యదర్శి నెమళ్ళ సంజీవ్, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, టీజేఎస్ కెఎస్ రాష్ట్ర కన్వీనర్ మల్లెల రామనాథం, కో కన్వీనర్ వరదబోయిన బాబు, టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మడెపల్లి కోటయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను 2026 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించింది. సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక.ఈ ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఈ 4 పెట్టుబడిదారీ అనుకూల కోడ్?లను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తోంది. ఈ కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్‌లు 8 గంటల పనిదినాన్ని పెంచుతాయి. కార్మిక ఇన్‌స్పెక్టర్లను యజమానులకు 'సహాయకులుగా' మారుస్తాయి, సంఘటితమయ్యే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత హక్కు మరియు కార్మిక వర్గం కష్టపడి సాధించుకున్న ఇతర హక్కులపై దాడి చేస్తాయి. పది కేంద్ర కార్మిక సంఘాలు 4 కోడ్?ల రద్దును ఇతర దీర్ఘకాల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ 2026.ఫిబ్రవరి.12న ఒక రోజు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయి.

ఫిబ్రవరి 12న జరిగే ఒక రోజు సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయడానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని కార్మికులందరూ పూర్తి స్థాయిలో కృషి చేయాలని పిలుపునిస్తోంది. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల రెగ్యులర్ కాంట్రాక్ట్ కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగ కార్మికులు, సేవా రంగ నిర్మాణ రంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు, మోటారు కార్మికులు, గిగ్ కార్మికులు, ఐటీ రంగ కార్మికులు అందరూ 2026 ఫిబ్రవరి 12వ తేదీన ఒక రోజు సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హెచ?ంఎస్ కొత్తగూడెం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గోదావరిలోయ బొగ్గుగని కార్మిక యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ రవి, ఉప్పర బోయిన రామ్మూర్తి మలూగూరి సుగుణ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

**అధిష్టానం నిర్ణయమే ఫైనల్**

**సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం**

**టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 21: కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు .




**నిజామాబాద్‌లోని డిటిఓ కార్యాలయంలో రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. గౌరవనీయులైన శ్రీ.బి.మహేష్ కుమార్ గౌడ్, ఎపిసిసి అధ్యక్షులు మరియు డిసిసి అధ్యక్షులు కె నాగేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆర్టిఎ సభ్యుడు రాజా నరెంధర్ గౌడ్, డిటిఒ జె ఉమా మహేశ్వర రావు,మరియు బి కిరణ్ కుమార్, ఎంవిఐ మరియు కె. శృతి అంవి, ప్రహ్లాద్ రావు, ఎఓ మరియు సిబ్బంది మరియు డ్రైవర్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.**

# దండు నాగేశ్వరరావుకు ఘన సన్మానం

**ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా కళాకారుల కచేరి**

**అలనాటి పాటల వేదిక**



నాగార్జునసాగర్ జనవరి 21 వాయిస్ టుడే ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాచర్ల మండలంలోని చింతపల్లి గ్రామంలో సినీ నటుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి పురస్కరించుకొని కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టి రామారావు పాటల కచేరీలో నాగార్జునసాగర్ కు చెందిన శ్రీ విఘ్నేశ్వర కళాపరిషత్ వ్యవస్థాపకులు , జూనియర్ ఏఎన?ర్,దండు నాగేశ్వరరావు ను కళాకారులు శాలువాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆనాటి ఎన్టీ రామారావు నటించిన చిత్రాలలోని పాటలను కళాకారులు గాయకులు ఆలపించారు ఈ కార్యక్రమంలో గాయకులు నాగూర్ బి ,క్రాంతి ,పరిమళ ,శ్యామల ,నాగమణి, కోటేశ్వరరావు, రామారావు అభిమానులు పాల్గొన్నారు.


# బొడ్రాయి వేడుకలకు ముస్తాబైన రంగశాయిపేట

- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం.
- నేడు జలాభిషేకం... రేపు బోనాల జాతర.
- ఆర్ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 21 : నగరంలోని రంశాయిపేటలో రెండు రోజుల పాటు బొడ్రాయి ఉత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో భాగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండేళ్ళ క్రితం ఆర్వైఎఫ్ ఆధ్వర్యంలో రంగశాయి పేటలో గ్రామదేవత (బొడ్రాయి) లను అంగరంగ వైభవంగా ప్రతిష్టించారు. బొడ్రాయి ప్రతిస్థాపన జరిగి రెండేళ్ళు పూర్తి కానుండటంతో గురు, శుక్రవారాల్లో ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గ్రామ పురోహితులు వెలిదె భార్గవశర్మ, ప్రదీప్ శాస్త్రిల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

### కొనసాగుతున్న ఏర్పాట్లు

ఈ సందర్భంగా బొడ్రాయి ప్రాంగణంలో పందిళ్ళను వేసి పచ్చనీ తోరణాలు కడుతున్నారు. లైటింగ్, సౌండ్స్ ఏర్పాటు చేసి బొడ్రాయి ప్రాంగణాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు.




పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.. ఇప్పటికే ఆర్ వై ఎఫ్, ఉత్సవ కమిటీ బాధ్యులు ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు.

రంగశాయిపేట ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవలను విజయవంతం చేసుకుందామని ఆర్వైఎఫ్ బాధ్యులు తెలిపారు. ఉత్సవాలకు గ్రామ ప్రజలంతా వచ్చి గ్రామదేవత అనుగ్రహం పొందాలని ఈ సందర్భంగా నిర్వహకులు తెలిపారు.

### నేడు జలాభిషేకం....

మాఘ శుద్ధ చవితి గురువారం రోజున ఉదయం 6 గంటలకు గణపతిపూజ, అగ్నిప్రతిష్ట. గ్రామ దేవతాల మూలమంత్ర హవచనము అనంతరం బొడ్రాయికి జలాభిషేకం (గ్రామ ప్రజలంతా గ్రామదేవతలకు జలాలతో అభిషేకాలు) చేస్తారు. భక్తులు రోజంతా గ్రామదేవతలకు జలాలతో అభిషేకాలు చేస్తారు. దీనితో పాటు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణాలతో హోమ క్రతువులు నిర్వహించనున్నారు. హోమాలలో పాల్గొనే భక్తులు పురోహితులు తెలిపిన పూజా సామాగ్రితో రావాలని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించనున్నారు.

### రేపు బోనాల ఉత్సవాలు....

ఉత్సవాలలో భాగంగా మాఘ శుద్ద పంచమి (వసంత పంచమి) సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి గ్రామ దేవతలకు బోనాలను సమ ర్పిస్తారు. అట్టహాసంగా కొనసాగే బోనాల జాతర ఉత్సలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది..



# పేదవిద్యార్థులకు అండగా నిలవాలి

తొర్రూరు, జనవరి 21 వాయిస్ టుడే : పేద విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు,స్థానికులు అండగా నిలవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లోని ఎంపీహెచ్ డబ్ల్యూ, ఎమ్మెల్టీ విద్యార్థులకు ఖమ్మం కు చెందిన కె.వి.రమణ మెమోరియల్ ఫౌండేషన్ చైర్ పర్సన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆప్రాన్లు పంపిణీ చేశారు.

ఆప్రాన్లను సంస్థ చైర్మన్, హాస్టల్ వార్డెన్ మధురిమ ల తో కలిసి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దళిత, గిరిజన విద్యార్థుల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందిస్తోందని, విద్యార్థులకు మెస్స్ చార్జీలు పెంచి వారికి నాణ్యమైన ఆహారం అందిస్తుందని తెలిపారు. పేద వర్గాల విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారిని ప్రయోజకులను చేసేందుకు కృషి చేస్తుందన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అందరి చేయూత అవసరమని, స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థలు సామాజిక స్పృహతో వ్యవహరించడం అభినందనీయమన్నారు. ఖమ్మం కు చెందిన కె.వి రమణ ఫౌండేషన్ ఎస్సీ పోస్మెట్రిక్ విద్యార్థుల సౌకర్యార్థం ఆప్రాన్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్, షెడ్యూల్ కులాల అభివృద్ధి విభాగం సిబ్బంది సదానందం , జీకే శ్రీనివాస్, సతీష్, మహేష్, కళాశాల డైరెక్టర్లు అశోక్, సాగర్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియా ఎనర్జీవీక్ సదస్సుకు శ్రీమాన్ ఎంపిక



తొర్రూరు, జనవరి 21 వాయిస్ టుడే : అంతర్జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా జనవరి 27 నుండి 30 వరకు భారత ప్రభుత్వం పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గోవాలో నిర్వహిస్తున్న ఇండియా ఎనర్జీ వీక్--2026 సదస్సుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి తొర్రూరు పట్టణానికి చెందిన పూసాల శ్రీమాన్ ఎంపిక అయ్యారు.స్వరాజ్ ఫౌండేషన్ కు చైర్మన్ గా వ్యవహరిస్తున్న ఆయనకు ఎన్జీవో సేవల విభాగంలో ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఓఎన్ జీసి అడ్వాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ క్యాంపస్ గోవాలో నిర్వహించబడే ఈ అంతర్జాతీయ స్థాయి సదస్సుకు, "హైడ్రోజెన్ ఇందనం-భవిష్యత్ అవసరాలు" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనాపత్రంతో ఈ అవకాశం లభించింది.హైడ్రోజన్ శక్తి వినియోగం, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన ఇంధన వనరుల అవసరం, భవిష్యత్ తరాలకు సుస్థిర అభివృద్ధి వంటి అంశాలను ఈ పరిశోధనా పత్రం ప్రస్తావించారు. ఈ ప్రపంచ స్థాయి శక్తివనరుల సదస్సులో 124 దేశాల ప్రతినిధులు, నాయకులు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విధానపరమైన అధికారులు వృత్తిపరంగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రసాయనశాస్త్ర కాంట్రాక్టు అధ్యాపకునిగా పనిచేసిన అనుభవం అలాగే విద్యా, సామాజిక మరియు పర్యావరణ రంగాల్లో తన సేవలను గుర్తించి ఈ అంతర్జాతీయ సదస్సు ఎంపికకు సహకరించిన భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి, కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# మిత్రుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు

తొర్రూరు, జనవరి 21 వాయిస్ టుడే : తొర్రూరు మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన నాగుల్ మీరా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. చర్లపాలెం హైస్కూల్ లో చదివిన బాల్యమిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వంతో మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు 2007-2008 బ్యాచ్ కి చెందిన 10వ తరగతికి చెందిన బాల్య మిత్రులు వాట్సాప్, స్టేటస్ చూసుకొని సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మిత్రుడి కుటుంబ భవిష్యత్? భద్రతను దృష్టిలో పెట్టుకొని రూ.50 వేల రూపాయలు సమీకరించి మిత్రుడు కుమారులు రియాన్, సోహెల్ పేర్ల మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్?డ్ డిపాజిట్ చేయించారు.ఈ సహాయం కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, స్నేహబంధాల గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పారు.అనంతరం పాస్ బుక్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు దొంతోజు వెంకటేష్,ఎనమాల రాకేష్, ఎల్పుకొండ రాంబాబు,అనుమాండ్ల గౌతమ్ రెడ్డి,నరేందర్,నీరజ,సరిత, ఎడ్ల రమ్య, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు నస్రీన్,లతిబ్బి,3వ వార్డు సభ్యులు ఎనమాల లక్ష్మీప్రసన్నకుమార్, సుశ్రుత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎనమల రవి,డాక్టర్ షేక్ అలీ, షరీఫ్,మనో,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జనవరి 21: సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మల్ బొప్పారం లో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని శ్రీమతి ప్రభకుమారి ఈ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ కోసం పదివేల రూపాయలను విరాళంగా ఇచ్చినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీ నాలం విద్యాసాగర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు శ్రీ నాలం విద్యాసాగర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉండడం వల్ల ఉదయం 8 గంటల 30 లకే పాఠశాలకు వస్తున్నారు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు పాఠశాలలో ఉండడం వలన విద్యార్థులకు శనగలు బబ్బెరలతో చేసిన గుడాలను అందిస్తే శారీరకంగా ఇంకా బాగుంటారని విద్యార్థుల శ్రేయస్సు దృశ్య ఈ ఈ రూపాయలను అందజేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్పాహార వితరణ దాత శ్రీమతి ప్రభకుమారి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బి గోదావరి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రతి తల్లి తన పాపకు పౌష్టికహారం అందించాలి

### సూపర్ వైజర్ గౌని లక్ష్మి

మాద్గులపల్లి జనవరి 21(వాయిస్ టుడే) మాడుగులపల్లి మండలంలోని దామరచర్ల ప్రాజెక్టు పరిధి లోని ఇందుగుల గ్రామ పంచాయతీ ఆవరణలో అంగన్వాడి సెంటర్ నందు అన్నప్రాసన వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ సూపర్వైజర్ గౌని లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడే సరైన పౌష్టికాహారం తీసుకోని అంగన్వాడీలో అదనపు ఆహారం కూడా తీసుకోవాలి అని వివరించారు. ప్రతి బుధవారం టీకాలు ఆరోగ్య పరీక్షలు చేపించుకొని బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి ఆరోగ్య పరిస్థితి తగ్గట్టుగా పౌష్టికాహారం తినిపించాలని తెలిపారు. గర్భవతి అని తెలిసిన మొదటి నెల నుండి 9 నెలలు వరకు 12 కేజీలు అదనంగా బరువు పెరగాలి అంగన్వాడి టీచర్ ని ఆశ వర్కర్ ల యొక్క సూచనలు తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మని ఇవ్వాలి కోరారు.పుట్టిన తర్వాత ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని 7వ నెల నుండి అంగన్వాడి బాలాంతం తో పాటు అదనపు ఆహారం అందించి మూడు సంవత్సరాలు పడేసరికి అంగన్వాడికి పంపించాలన్నారు. అంగన్వాడీ లో పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో విద్యని అందించడం జరుగుతుంది అని అన్నారు.పిల్లలు శారీరకంగా మానసికంగా సాంఘికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు ఈ కార్యక్రమలో అంగన్వాడీ టీచర్ నాగమణి పిరదోసి ఏ ఎన్ ఎం సునీత.ఆశ వర్కర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## మునిసిపల్ ఎన్నికల సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్

### మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాఎఎ.చంద్రశేఖర్

### సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి

ఝరాసంగం జనవరి 21 (వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు నూతనంగా ఏర్పాటు చేసిన కోహిర్ మునిసిపాల్టీల ఎన్నికల సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు డాఎచంద్రశేఖర్. ప్రసంగిస్తూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అందరూ నాయకులు కార్యకర్తలు సమీక్షిగా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయలని కొరకు, అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పార్టీ పరంగా సమన్వయం పాటించి అధిష్టానం మొగ్గు చూపినా వారికే ఈ ఎన్నికల్లో పని చేసి ప్రతి ఒక్కరికీ మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను వివరించి జరుగుతున్న అభివృద్ధిని చూపిస్తూ అభ్యర్థుల గెలుపు దిశగా కృషి చేసి జహీరాబాద్ లో మరియు కోహిర్ లో కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్ ,కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి. పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు , మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ , మాక్సూద్ అహ్మద్ , నరసింహా రెడ్డి గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ , మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాసుం ,కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్ , హుగ్గేల్లి రాములు, కోహిర్ పట్టణ అద్యక్షులు శంషీర్ , మాజీ ఎంపీపీ షౌకత్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ మండల సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఎడవెల్లి విద్యార్థిని ప్రతిభ



ముదిగొండ మండలం జనవరి 21 వాయిస్ టుడే: మండల కేంద్రంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ (సోషల్ టాలెంట్ టెస్ట్) లో ఎడవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి డి. యశ్వంతి అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.సామాజిక శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు నిర్వహించిన ఈ పోటీలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్నప్పటికీ, యశ్వంతి అత్యధిక మార్కులతో మొదటి స్థానంలో నిలిచి తన పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. **ఉపాధ్యాయుల హర్షం:** ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం యశ్వంతిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినిలోని పట్టుదల, సామాజిక అంశాలపై ఆమెకు ఉన్న అవగాహనే ఈ విజయానికి కారణమని వారు కొనియాడారు. భవిష్యత్తులో యశ్వంతి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన యశ్వంతిని గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు అభినందనలతో ముంచెత్తారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నందికొండ మున్సిపల్ కమిషనర్ డి.మురళి

నాగార్జునసాగర్ జనవరి 21 వాయిస్ టుడే ప్రతినిధి : నందికొండ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వేణు బదిలీ అయ్యారు. బుధవారం ఆయనను అచ్చంపేట మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది,అదేవిధంగా ప్రస్తుతం అచ్చంపేట మున్సిపల్ కమిషనర్? గా విధులు నిర్వహిస్తున్న డి మురళిని నందికొండ మున్సిపాలిటీకి బదిలీ చేశారు, ఈ మేరకు పురపాలక శాఖ ఉన్నతాధికారు లు ఉత్తర్వులు విడుదల చేయడంతో,నేటి నుండే ఈ బదిలీలు అమల్లోకి వచ్చినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది బదిలీపై వెళుతున్న కమిషనర్ కు సాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి వీడ్కోలు పలికారు,అలాగే మున్సిపల్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉమామహేష్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు సాల్వతో సన్మానించారు.

# అగ్ర కుల నేతలు శ్రీనివాస్ రెడ్డి, భూపతిరెడ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### వెంకటేష్ గౌడ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన బీసీ సమాజ్..




వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా, జనవరి, 21: భూత్పూర్ మండల కేంద్రంలో మదిగట్ల గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ పై కాంగ్రెస్ భూత్పూర్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ భూపతిరెడ్డి లు కలిసి దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిసి సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ ఖండించారు..

బాధితుడు వెంకటేష్ గౌడ్, భూత్పూర్ మండల కేంద్రానికి చెందిన నాయకులు బుధవారం బీసీ సమాజ్ కార్యాలయానికి వచ్చి బిసి కుల సంఘ నాయకులతో పెద్దలతో మాట్లాడుతూ భూత్పూర్ ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఉన్న తనను అకారణంగా కారులో తీసుకెళ్లి పిడికెత్తులు గుద్దుతూ,కర్రెలతో తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు వాపోయాడు..

అకారణంగా దాడికి గురిచేసిన శ్రీనివాస్ రెడ్డిని ,భూపతిరెడ్డిని చట్టరీత్య చర్యలు తీసుకొని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని బాధితునికి రక్షణ కల్పించాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

బీసీ జేఏసీ రైట్స్ స్టేట్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఈనాడు బీసీలు రాజకీయంగా ఎదుగుతున్న ఈ తరుణంలో బీసీలపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తే చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గతంలో జడ్చర్ల పోలీస్ స్టేషన్లో జరిగిన సంఘటన పట్ల చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఈరోజు బీసీ బిడ్డపై దాడి జరిగిందని, అప్పుడే అతని పట్ల కఠిన వైఖరి అవలంబించి ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదన్నారు..

తక్షణమే శ్రీనివాస్ రెడ్డి భూపతిరెడ్డి పై రౌడీషీట్ ఓపెన్ చేయాలని, ఇద్దరిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వారు కోరారు. శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ వెంకటేష్ గౌడు కు తగిన న్యాయం జరగకుంటే బీసీ సమాజ్ మరియు బీసీ కుల సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి భూత్పూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న , భూత్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ బసవరాజు గౌడ్ , మాజీ రైతుబంధు అధ్యక్షులు నరసింహులు గౌడ్, సీనియర్ నాయకులు మురళి గౌడ్, నారాయణ, మేకల సత్యనారాయణ, మైనారిటీ సంఘం అధ్యక్షుడు సాదిక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నరేష్ గౌడ్, గజేందర్ గౌడ్, రాకేష్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు, "ఆరైవ్ అలైవ్ 2026 పేరిట ప్రత్యేక ఉద్యమం ప్రారంభం

### ఝరాసంగం స్థానిక క్రాంతి కుమార్ పాటిల్

ఝరాసంగం.. జనవరి 21: ఝరాసంగం మండల కేంద్రమైన ప్రధాన చౌరస్తా పైన పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మరియు వాహనదారుల్లో చైతన్యం నింపేందుకుఝరాసంగం పోలీసులు బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లతో ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస? క్రాంతి కుమార్ పాటిల్ వాహనదారులు, ఆటో డ్రైవర్లు మరియు ప్రజలకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణ రక్షణ కవచమని వివరించారు కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల ప్రమాద తీవ్రత తగ్గుతుందని తెలిపారు."డ్రింక్ అండ్ డ్రైవ్" వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు.అతి వేగం ప్రమాదకరం అని, నిర్ణీత వేగ పరిమితిని పాటించాలని అన్నారు.బ్యానర్లను ప్రదర్శిస్తూ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. నిబంధనలు పాటించి సురక్షితమైన సమాజాన్ని నిర్మించాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగించేదాకా పోరాటం

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ ,జనవరి 21(వాయిస్ టుడే ప్రతినిధి ): టిఆర?స్ హయాంలో బాలాజీ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బాధితులకు అప్పగించేదాకా ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులైన వాళ్లను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగించడం లేదని విమర్శించారు... తమ హయాంలో పక్కాగా ఇళ్ళను నిర్మించి మౌలిక వసతులు కల్పించే సమయంలో అసెంబ్లీ నోటిఫికేషన్ విడుదల అయిందని అయితే మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.... పాద దుస్తుల డేరాలలో చస్తూ బతుకుతున్న కోతులవాళ్లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.. కాగా ఇప్పటివరకు కనీసం తాను ఎలా ఉన్నామో ఏం చేస్తున్నామో కూడా పలకరించలేదని.. అప్పుడు ఇప్పుడు తమరే మాకు అండగా ఉన్నారని కోతుల వారు మాజీ ఎమ్మెల్యే ఎదుట తమ బాధలను వెళ్ళబోసుకున్నారు.. మాజీ ఎమ్మెల్యే వెంట విఆర?స్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ కర్ల సుందర్రావు చలిగంటి వెంకట్ ఇమ్రాన్ పట్టణ నాయకులు ఉన్నారు.

## అక్షర హై స్కూల్లో భారత్ స్కౌట్స్ & గైడ్స్ విద్యా బ్యాచ్ ప్రారంభోత్సవ వేడుకలు



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 21: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని అక్షర హైస్కూల్లో భారత్ స్కౌట్స్ ఽ గైడ్స్ ద్వితీయ బ్యాచ్ ప్రారంభోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్, మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్,పుప్పాల హేమ స్కౌట్స్ ఽ గైడ్స్ వారికి గౌరవ వందనాలు స్వీకరించి తదుపరి బ్యాచ్ను ప్రారంభించారు. కొన గోవర్ధన్ మాట్లాడుతూ.... విద్యార్థులతో క్రమ శిక్షణ ఇచ్చిన దేశభక్తి సంఘ సేవ మంచి అలవాట్లు అలాంటి స్కౌట్స్ ఽ గైడ్స్ ట్రైనింగ్ మూలన అలవార్చుకుంటున్నారు అని అన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ...మారుతున్న సమాజంలో విద్యార్థులుగా శారీరాక దృఢత్వం దేశభక్తి ఉత్తమమైన అలవాట్లు అప్పుడు మేము చదువుకున్న ల్యాండ్ ఫోన్లు ఉండేవి ఇప్పుడు చేతి ఒకటి ఫోన్లు రావడంతో విద్యార్థులు ఆగం కావద్దని అన్నారు. స్కౌట్స్ ఽ గైడ్స్ ట్రైనింగ్ అందిస్తున్న ఏకైక పాఠశాల మన అక్షర హై స్కూల్ ట్రైనింగ్ ఉపయోగించుకొని సమాజంలో చాలా గవర్నమెంట్ జాబుల్లో కూడా పది పర్సెంట్ రిజర్వేషన్లు ముందు ముందు ఉన్నంత విద్యలో సీట్లో కూడా రిజర్వేషన్లుగా ఈ స్కౌట్స్ ఽ గైడ్స్ నేషనల్ సర్టిఫికెట్ వలన ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొట్టూరి శ్రీనివాస్, ప్రిన్సిపల్ గుండు ప్రవీణ్,ఇతర ఉపాధ్యాయ బృందం,స్కూల్ డైరెక్టర్స్ కొట్టూరి శ్రీలేఖ,పుప్పాల హేమ,పేరెంట్స్ కమిటీ మెంబర్, వనపత్రి రామకృష్ణ,విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ

### జహిరాబాద్ స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు

వాయిస్ టుడే ఝరాసంగం జనవరి 21 జహీరాబాద్ వ్యవసాయ సహాయ కేంద్రంలో ఈరోజు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్?రావు గారి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోటవేటర్, పవర్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయర్, పవర్ విడర్ తదితర ఆధునిక వ్యవసాయ పనిముట్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్?రావు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజి మునిసిపల్ చైర్మన్ తంజిం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి సర్పంచ్?లు సురేష్, జగదీష్, వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## భూక్య రాంబాబును అత్యదిక మెజారిటితో గెలిపించాలి

మిర్యాలగూడ జనవరి 21(వాయిస్ టుడే): మిర్యాలగూడ పట్టణంలోని 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశము పార్టీ వార్డు కమిటి అధ్వర్యంలో ఇట్టి సమావేశానికి మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస రావు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పి.ఏ భూక్య రాంబాబు రావటంతో గిరిజనులు అంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు భవ్యిషత్తులో వారి ద్వారా మనం మన కాలనికి అన్నీ పెండింగ్ పనులు చేసుకోవచ్చని అన్నారు.కావున అందరు సమిష్టిగా కృషి 20 రోజులు అవిశ్రామంగా కష్టపడి మన అభ్యర్థి భూక్య రాంబాబుని భారి మెజారిటితో గెలిపించి మన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమములో వార్డు బి ఆర్ ఎస్ అధ్యక్షులు సుంకోజు మురళి చారి, తిరందాస్ విష్ణు, షేక్ ఫయాజ్, మెరుగు రాజు యాదవ్, వర్కాల సురేష్, సాధినేని శ్రీనివాస రావు, పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్, హాజార్ సింగ్, మేకల వెంకన్న, రేవన్,వి.వి రావు,రఘురామయ్య, ఇస్లావత్ రమేష్, లాలు నాయక్, రమేష్ చారి,నాగర్జు, పానుగోతు సురేష్, యాదగిరి రాజు, అలీం భాయ్, ఇక్బాల్, సాంబయ్య చారి తదితరులు ఉన్నారు.



# పక్క వార్డుల పరిచయం కోసం అగచాట్లు పడుతున్న కౌన్సిలర్ అభ్యర్థులు...

### గత సంవత్సర కాలంగా గ్రౌండ్ వర్క్

### గందరగోళంగా రిజర్వేషన్లతో గజిబిజి...



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 21: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 20వార్డుల్లో పోటీచేస్తున్న అభ్యర్థులకు రిజర్వేషన్ లు గట్టి షాక్ నిచ్చాయి.పోటీచేసే అభ్యర్థులు గత కొద్దీ రోజులుగా పోటీచేసుకుందామనుకున్న వార్డుల్లో గ్రౌండ్ వర్క్ చేసుకొని వార్డ్ ప్రజలతో మమేకమైపోయారు. కాని ఒక్కసారిగా రిజర్వేషన్ లు తారుమారు అవడముతో అన్నివార్డుల్లో ఆశావహుల అభ్యర్థుల ఆశలు అవిరై పోయాయి.దింతో పక్కవార్డుల్లో పోటీచేయాల్సి రావడముతో మళ్ళీ ప్రచారం చేయడం వార్డు ప్రజలను ఓట్లకోసం పరిచయం చేసుకుంటూన్నారు. ఈ సందర్భంగా కొన్ని వార్డుల్లో వేరే వార్డు అభ్యర్థులు రావడం ఎందని పార్టీ అంతర్గత సమావేశాల్లో స్వంత వార్డు నాయకులు ప్రశ్నిస్తున్నారు. దింతో పార్టీ టికెట్ల గురించి కూడా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎవరికీ టికెట్ ఇవ్వాలో అనే దానిపై వివిధ పార్టీలు అంతర్గత సర్వే కూడా చేస్తున్నారు.గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని వివిధ పార్టీలు ప్రకటించాయి. ఈసారి స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎక్కువగానే పోటీకి సై అంటున్నారు. గతములో రిజర్వేషన్ అయిన వార్డులు ఈసారి జనరల్ కావడంతో ఆ వార్డుల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో పట్టణ ప్రజలు కొత్త వారికి స్వతంత్ర అభ్యర్థులు యువతను గెలిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ కౌన్సిల్లర్లకు గెలిచే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. చైర్మన్ పదవి విషయములో మున్సిపల్ చైర్మన్ ఎస్సి జనరల్ కావడముతో పెద్దగా పోటీలేకుండాపోయింది. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో చైర్మన్ అభ్యర్థులకి పెద్దగా పోటీలేకుండా పోయింది.

# సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం

### ఆర్ఓబీ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం

### నిట్ కళాశాల నుంచి హంటర్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు

### కాజీపేట ఆర్ఓబీ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



కాజీపేట, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. కాజీపేట ఫాతిమా నగర్ నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను బుధవారం రోజున సంబంధిత రోడ్లు భవనాల (R&B) శాఖ అధికారులతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణాకు ఈ ఆర్ఓబీ (ROB)ని అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిధులను సత్వరమే మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల పనుల్లో కొంత జాప్యం చోటు చేసుకున్నట్లు చెప్పారు. ప్రధానంగా ఈ బ్రిడ్జి రైల్వే శాఖ పరిధిలో ఉండటం,నిర్మాణానికి అవసరమైన భారీ పరికరాలు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావాల్సి రావడం వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు. అయినప్పటికీ రైల్వే అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

రానున్న అతికొద్ది కాలంలోనే కాజీపేట ఆర్ఓబీ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మేడారం జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో వారికి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగరం నలువైపులా ఉన్న బ్రిడ్జిల పనులను వేగంగా పూర్తి చేయడానికి ఎమ్మెల్యేలందరం సమిష్టిగా కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి నిట్ కళాశాల నుంచి హంటర్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు ప్రక్రియను ప్రారంభించామని,ఈ పనులు పూర్తయితే నగరంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,విజయ శ్రీ రజాలీ, మానస రాంప్రసాద్,వేముల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో గ్రామసభ విజయవంతం

### గ్రామాభివృద్ధే లక్ష్యంగా కీలక తీర్మానాలు



చిగురుమామిడి, జనవరి 21 (వాయిస్ టుడే) : చిగురుమామిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ శ్రీమతి ఆకవరం భవాని శివప్రసాద్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ మధ్యలో ప్రధాన రోడ్డును ఆనుకుని ఉన్న వైన్ షాపును ఊరు చివరికి మార్పు చేయాలని, అలాగే గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామసభ తీర్మానించింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో నూతనంగా వాటర్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడతామని ప్రకటించారు. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని స్పష్టం చేశారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ క్వార్టర్స్?లో నిర్మాణంలో ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయుటకు అవసరమైన నిధుల సమీకరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామంలోని ముఖ్యమైన వాడలలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నచో గ్రామపంచాయతీ కార్యాలయంలోని ఫిర్యాదు రిజిస్టర్?లో నమోదు చేయాలని, అలా నమోదు అయిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఉపాధి హామీ పథకం కింద పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణానికి ఆసక్తి ఉన్న రైతులు ప్రణాళికలు సమర్పిస్తే వాటిని మండల అధికారులకు పంపించి పనులు మంజూరు చేయిస్తామని తెలిపారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు లేని ప్రాంతాలలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో దశలవారీగా పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు ఇప్పటివరకు గ్రామంలో 680 కోతులను తన సొంత నిధులతో పట్టించామని, మిగిలిన కోతులను కూడా పట్టి గ్రామాన్ని కోతుల బెడద నుంచి విముక్తి చేస్తామని సర్పంచ్ వివరించారు. గ్రామంలోని నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, గ్రామ గ్రంథాలయంలో అన్ని వర్గాల విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు సమకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో రోడ్లపై లేదా మురికి కాలువల్లో చెత్త వేస్తే జరిమానా విధించాలని గ్రామసభ తీర్మానించింది. అలాగే చికెన్ సెంటర్ల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలను చెరువుకట్టలపై పడేస్తే వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు. ఈ గ్రామసభ సమావేశానికి ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మహిళల అభివృద్ధే లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలు

### ఇందిరా గాంధీ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం గర్వకారణం

### రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు..

### రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



హనుమకొండ, వాయిస్ టుడే: రాష్ట్రంలోని మహిళల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఎఫ?ఎం సాంఘీక సంస్థ ఆద్వర్యంలో వనమ్ మహిళా సహకార సంఘం 18వ సర్వ సభ్య సమావేశం బుధవారం హనుమకొండలోని సుబేదారి లో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక,సామాజిక భద్రత కల్పించడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక పథకాలలో ముఖ్యమైనది "ఇందిరమ్మ ఇళ్లు" అని.. దేశ తొలి మహిళా ప్రధాని,మహిళా శక్తికి ప్రతీక అయిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరుతో ఈ ఇళ్ల నిర్మాణం చేపట్టడం గర్వకారణమన్నారు. సొంత ఇల్లు లేని నిరుపేద మహిళలకు పక్కా ఇల్లు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రధాన లక్ష్యమని జంగా రాఘవ రెడ్డి తెలిపారు.

మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అదే విధంగా మహిళల రోజువారీ ఖర్చులను తగ్గించి వారి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసింది. దీని వల్ల ఉద్యోగాలు,విద్య,వైద్యం వంటి అవసరాల కోసం మహిళలు ఎలాంటి ఆర్థిక భారమూ లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం లభిస్తోంది. ఇది మహిళల చలనం,స్వతంత్రతను మరింత పెంచుతుందని తెలిపారు. ఇళ్లలో విద్యుత్ ఖర్చు భారాన్ని తగ్గించేందుకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తూ మహిళలకు పెద్ద ఊరట కల్పించిందని.. విద్య,ఉపాధి, ఆరోగ్యం, నివాసం,రవాణా వంటి ప్రతి రంగంలో మహిళలకు మేలు చేసే విధంగా విధానాలు రూపొందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని జంగా రాఘవరెడ్డి తెలియజేశారు.



## నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం

### ఝరాసంగం సర్పంచ్ వినోద బాలరాజ్

### ఉప సర్పంచ్ గడ్డం మమత అనిల్ పాటిల్

ఝరాసంగం మండల కేంద్రమైన గ్రామ పంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ వినోద బాలరాజ్, ఉప సర్పంచ్ గడ్డం మమత అనిల్ పాటిల్ ఆధ్వర్యంలో అధికారుల సమక్షంలో తొలి గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సర్పంచ్ వినోద బాలరాజ్, పంచాయతీ కార్యదర్శి వీరన్న పటేల్ లకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి అందరూ కలసికట్టుగా పని చేయాలని కార్యదర్శి వీరన్న పటేల్ పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సహకారంతో ఝరాసంగం గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. గ్రామసభలో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు, మరియు ఇతర ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు సరైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం మమత, వార్డ్ మెంబర్స్, నాగేష్. రమేష్. శంకర్. నవీన్.ప్రవీణ్. తేజమ్మ. మార్త. పంచాయతీ సిబ్బంది. పాల్గొన్నారు.



## బడి సోపతికి బడా పదవి రావడంతో సంబరాలు చేసుకున్న చిన్ననాటి మిత్రులు

### హుస్నాబాద్ ప్రాంత ముద్దుబిడ్డ శ్యాంప్రసాద్ లాల్ ఐఏఎస్‌గా ఎన్నిక కావడం గర్వకారణం

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన గాజుల శ్యామ్ ప్రసాద్ లాల్ కి ఐఏఎస్ హోదా రావడంపై తమతో చదువుకున్న బలిసోపతి స్నేహితులు టపాకులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా 1996లో గ్రూప్ 2లో డిప్యూటీ తహసీల్దార్ గా రెవెన్యూ శాఖలో ఉద్యోగం పొంది అంచాలంచేలుగా పదోన్నతులు పొందుతూ ఈ రోజు ఐఏఎస్ హోదా వచ్చినందున 1983–84తనతో చదువుకున్న బడి సోపతుల స్నేహితులు అందరు కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాకులు కలుస్తూ స్వీట్లు పంచుతూ సంబరాలు జరిపారు. శ్యామ్ ప్రసాద్ స్నేహితులు మాట్లాడుతూ చిన్నతనం కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగం సంపాదించి ఈరోజు ఐఏఎస్ హోదా రావడం సంతోషకరమన్నారు.ఎంతో మంది కుదుకుల పిల్లలకు, కళాకారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాడని, తన తండ్రి గాజుల రాజేశం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు ఉన్నతిననుగా తీర్చిదిద్దాడని తండ్రి బాటలో శ్యాంప్రసాద్ సేవాగుణములో ముందున్నాడని అన్నారు. తన జీవితం యువత ఆదర్శంగా తీసుకోవాలని యువతను కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అశోక్, ఎస్. అశోక్, కనుకయ్య, కొండూరి శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్ కట్టా సత్యం వడ్డేపల్లి వెంకటరమణ ఐత శ్రీధర్సుంకే జగన్నాథం, కన్నోజు శ్రీనివాస్, ఉప్పుల వెంకటరమణ రేడ్డి భూ శంకరాచారి భూక్య సంపత్ రాయికుంట చందు తగరపు లక్ష్మణ్,బడి సోపతులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ 3 వ పోలీస్ స్టేషన్ సీఐగా తిరుమల్ గౌడ్ నియామకం



కరీంనగర్,జనవరి21 (వాయిస్ టుడే):కరీంనగర్ పట్టణ 3 వ పోలీస్ స్టేషన్ సీఐ గా తిరుమల్ గౌడ్ ను నియమిస్తూ సీపీ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. హుజూరాబాద్ సిఐగా పనిచేస్తున్న తిరుమల్ గౌడ్ పట్టణానికి బదిలీపై వచ్చారు. గతంలో ట్రాఫిక్ సీఐగా పట్టణంలో పని చేసిన అనుభవం ఉండటం వల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

## బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కరీంనగర్, జనవరి 21(వాయిస్ టుడే): పట్టణంలోని39 వ డివిజన్ బిజెపి నాయకులు,ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి,కంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలోడివిజన్లోని వరసిద్ధి కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మెడికవర్ హాస్పిటల్,వాసన్ ఐ కేర్ కరీంనగర్ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని డివిజన్లోని స్థానిక ప్రజల కోసం చేపట్టారు.ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు,బరువు,బిపి , జి ఆర్ బి ఎస్,ఈసీజీ,2డి ఈకో, ఉచిత కంటి పరీక్షలు లను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు.ఈ ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సునీల్ రావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు,కార్యకర్తలు ,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## నేవి దళ్‌కు ఎంపికైన క్యారెట్‌లకు అభినందనలు

కరీంనగర్,జనవరి 21(వాయిస్ టుడే): స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్ ఎన్సిసి యూనిట్ కు చెందిన ముగ్గురు సీనియర్ క్యాడెట్లు నేవీ దల్ కు ఎంపికైన సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ డాక్టర్ కె రామకృష్ణ మాట్లాడుతూ డిగ్రీ చదువులతో పాటుగా ఎన్సిసి అదనంగా నేర్చుకొనుట వల్ల జీవితంలో క్రమశిక్షణ అలవడి దేశ సేవకు కావలసిన ఉత్తమ పౌరులుగా ఎదుగుదలకు తోడ్పడునని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ కల్నల్ వి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ నైన్ తెలంగాణ బెటాలియన్ లో ఎస్ ఆర్ ఆర్ కళాశాల క్యాడెట్లు అన్ని రంగాల్లో ప్రత్యేక ప్రతిభను కనబరుస్తూ ఉత్సాహంగా పాల్గొంటున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఉద్యోగానికి ఎంపికైన జి .శివ ప్రసాద్,ఏ. నవీన్,బి.దిలీప్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి కెప్టెన్ రేల్ల సంజీవ్,సాగర్ సింగ్,పీవీ రావు కళాశాల ఉపన్యాసకులు క్యాడెట్లు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెజవాడ నరసింహారావు కన్నుమూత



ముదిగొండ జనవరి 21 వాయిస్ టుడే : అమ్మపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహా సీనియర్ నాయకులు బెజవాడ నరసింహారావు బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.నరసింహారావు పార్టీకి అందించిన సేవలు వెలకట్టలేనివని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని స్థానిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు గాఢ సానుభూతిని తెలియజేశారు.

## దుండ్రపల్లి గ్రామ అభివృద్ధి పనులకోసం ఎమ్మెల్యే సత్యం కు వినతి పత్రం



బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) జనవరి 21: దుండ్రపల్లి గ్రామ అభివృద్ధి కోసం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను సర్పంచ్ జంగం అంజయ్య తో పాటు గ్రామ ప్రజలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దుండ్ర పల్లి కుర్మ యాదవ్ సంఘం వారు సంఘ భవనం స్లాబ్ నిర్మాణ దశలో ఆగిపోయిందని దాన్ని పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని మరియు బీరప్ప దేవాలయం కు విద్యుత్ సౌకర్యం లేదు దానికి మూడు కరెంట్ స్తంభాలు వేసి లైను మంజూరు ఇప్పించగలరు అని వినతి పత్రం లో పేర్కొన్నట్లు సర్పంచ్ జంగం అంజయ్య తెలిపారు. దానికి ఎమ్మెల్యే వెంటనే స్పందించి సెస్ ఎండి చెప్పడం జరిగిందనీ అలాగే భవనానికి నిధులు మంజూరుకు పంపడం జరిగిందని అన్నారు. వెంటనే స్పందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు సర్పంచ్ జంగం అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో చెక్కబండి భూమిరెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు గుంటి అంజయ్య, ఎండి బాబు, అనంత రెడ్డి, పెద్ది అంజయ్య, అనిల్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ రేసులో తుపాకుల ఎలగొండ స్వామి



ఖమ్మం జిల్లా జనవరి 21 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా రాజకీయ వేదికపై ఈ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. బడుగు,బలహీన వర్గాల ఆశల ప్రతీకగా, బీసీ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుల్లో ఒకరిగా రాజకీయ రంగంలో నిలదొక్కుకున్నారు. ముదిగొండ మండల రాజకీయ ముఖచిత్రంలో అజాతశత్రువుగా పేరు గడించిన ఎలగొండ స్వామి, ప్రజలతో మమేకమై నడిచే నేతగా గుర్తింపు సంపాదించారు. ముత్తారం గ్రామ సర్పంచిగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేసిన ఆయన, అనంతరం ముదిగొండ పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్గా బాధ్యతలు చేపట్టి రైతుల మన్ననలు పొందారు. సొసైటీ చైర్మన్‌గా ఉన్న కాలంలో రాజకీయాలకు అతీతంగా, కుల, మత, పార్టీ భేదాలు లేకుండా రైతుల సేవలో ముందువరుసలో నిలిచారు. తన వద్దకు వచ్చిన ప్రతి రైతుకూ న్యాయం చేకూర్చాలనే సంకల్పంతో పనిచేసి, సహకార రంగానికి విశేష గౌరవం తీసుకొచ్చారు. అదే నిబద్ధతతో ముదిగొండ సొసైటీకి రాజకీయాలకతీతంగా ఏకగ్రీవ ఎన్నిక సాధించేంతగా రైతుల ఆదరాభిమానాలు చూరగొనడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. తుమ్మల నాగేశ్వరరావుకి నమ్మిన బంటుగా ఉంటూనే, డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్కతో, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో సౌహార్దపూర్వక సంబంధాలు కొనసాగించడం ఆయన రాజకీయ పరిపక్వతకు నిదర్శనం.

## పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం

**ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: అవసరమున్న ప్రతి డివిజన్ లలో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బుధవారం 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామంలో సూమరు రూ.60 లక్షల సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరియు మేయర్ గుండు సుధారాణి లతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో సబ్ సెంటర్ కోసం ఏఎన?ం,ఆశ వర్కర్లు ఎమ్మెల్యే నాగరాజు కు వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని,అవసరమున్న ప్రతి డివిజన్‌లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.



## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

**అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా ముత్యాల మల్లేష్ యాదవ్ ఏకగ్రీవం..**

**ప్రధాన కార్యదర్శిగా బావు తిరుపతి ఎన్నిక..**

సైదాపూర్(వాయిస్ టుడే):యాదవులు రాజకీయ,ఆర్థిక,సామాజిక సేవా రంగంలో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు ముత్యాల మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు.బుధవారం అఖిలభారత యాదవ సంఘం సైదాపూర్ మండల అధ్యక్షుడిగా మండలంలోని పెరికపల్లే గ్రామానికి చెందిన ముత్యాల మల్లేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు.సైదాపూర్ విశాల పరపతి సంఘం ఫంక్షన్ హాల్లో జరిగిన మండల స్థాయి సమావేశంలో యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.మండల ప్రధాన కార్యదర్శిగా బావు తిరుపతిని ఎన్నుకున్నట్లు చెప్పారు.కమిటీ ఎన్నిక అనంతరం ముత్యాల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత యాదవ సంఘమును అన్ని గ్రామాల్లో బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతూ,యాదవుల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి తమ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ముత్యాల మల్లేష్ యాదవ్ కు బంధువులు,మిత్రులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీమండల అధ్యక్షుడు మండల కొమురయ్య,మాదం స్వామి,మాదం శ్రీనివాస్, రవీందర్, నేతుల మధుకర్,పిల్లి కొమురయ్య,బండి రమేష్,ఒజ్జె కొమురయ్య, శ్రీనివాస్, బిక్షపతి, జంపయ్య, మల్లేష్, సంపత్,రవీందర్,మహిపాల్,రాజు,అశోక్,మహేష్ అన్ని గ్రామాల యాదవ సోదరులు పాల్గొన్నారు.



## మేడారం జాతర తర్వాతనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం డిమాండ్**

కరీంనగర్,జనవరి21(వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సమ్మక్క సారక్క జాతర తర్వాత విడుదల చేయాలని బీసీ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. భాగ్య నగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేయాలని బిపి సంక్షేమ సంఘం పక్షాన కోరారు.ఈనెల చివరన ఆసియాలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించడం జరుగుతుంది తెలంగాణ లోని చాలా ప్రాంతాల ప్రజలు భక్తిశ్రద్ధల మధ్య ఈ పండుగను నిర్వహించుకుంటారు.ఈ సమయంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారుతుంది ప్రభుత్వం ఈ సమ్మక్క సారక్క జాతరను గుర్తుంచుకొని ఎన్నికలను వాయిదాల వేయాలని భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ప్రభుత్వం జాతర ఏర్పాట్లలో నిమగ్నమవడం వల్ల ఎన్నికలు కూడా నిర్వహించడం ఇబ్బందికరంగా అవుతుందనీ,వీటి అన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు వాయిదా వేయాలని,భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరారు.ఈ సమావేశంలోబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి,బోయిని ప్రశాంత్,రవి గౌడ్ , సతీష్, బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.




## పారిశుద్ధం ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ నల్లమోహన్

**పది ఏళ్ల తరువాత మురుగు కాలువలకు మోక్షం**

బోయినపల్లి జనవరి 21 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లిలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ నల్లమోహన్ తెలిపారు.గ్రామం లో ఎప్పటికప్పుడు మురుగు కాలువలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గ్రామం లో బస్టాండ్ ప్రాంతం,ప్రధాన రహదారి లో మురుగు కాలువలు కంపు కొడుతున్న విషయం తెలుసుకొని ప్రత్యేక సిబ్బంది నీ ఏర్పాటు చేసి పది ఏళ్ల నుండి తొలగని మురుగు బాధను నూతన సర్పంచ్ నల్ల మోహన్ తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లో మొదటి ప్రాధాన్యత పరిశుద్ధం పై దృష్టి సారించినట్లు తెలిపారు.గ్రామ సమస్యల పరిష్కారానికి ఏళ్ల వేళల కృషి చేస్తానని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి భాషమార్చుకోవాలి లేదంటే ప్రజాక్షేత్రంలో ద్రోహిగా నిలబెడుతాం

**మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్**



కరీంనగర్,జనవరి 21(వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక రౌడీషీటర్ గా ప్రవర్తిస్తున్నారని కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్‌యస్ పార్టీ శ్రేణులతో కలిసి రెండవ పట్టణ పోలీసులకు సిఎంపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ఒక బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను దూషించడంతోపాటు బి ఆర?స్ పార్టీకి చెందిన జెండా గద్దెలను కూల్చివేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తా అతనికి అర్థం కావడంలేదని ఎద్దేవా చేశారు.సీఎం చేసిన వ్యాఖ్యలపై తీసుకోవాలని త్వరలో డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికై ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవ్యక్తి ఈ విధంగా బాధ్యతారహితంగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమన్నారు.సీఎం వ్యాఖ్యలు శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఉండటంతో పాటు.. రాజకీయ ప్రత్యర్థులపై ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు.అధికార మదంతో సీఎం వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల రాష్ట్రంలో అల్లర్లు చెలరేగే ప్రమాదం ఉందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పొన్నం అనిల్ బీఆర?స్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలి, నాయకులు ఆరే రవి గౌడ్,మాజీ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్ , శాతవాహన యూనివర్సిటీ బిఆర?స్వి అధ్యక్షులు చుక్క శ్రీనివాస్,నగర బిఆర?స్వి అధ్యక్షులు బొంకూరి మోహన్,సోమిరెడ్డి నరేష్ రెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్, దినేష్ , అన్వేష్ , విక్రమ్ పాల్గొన్నారు .



## పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన రాజస్థాన్ బృందం

కరీంనగర్,జనవరి21(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ తీరును రాజస్థాన్ అధికారుల బృందం పరిశీలించింది.రామడుగు మండలం వెలిచాల గ్రామంలో ఈ బృందం అధికారులు సందర్శించి అక్కడ చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను సేకరించడం,గ్రామస్తులు తడి పొడి చెత్తను వేరువేరుగా ఉంచి పారిశుద్ధ్య వాహనానికి అందించడం,సేకరించిన చెత్తతో ఎరువుల తయారీ విధానం తదితర అంశాలను ఈ బృందం అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను కలిశారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును,పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం,ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను గురించి బృందం సభ్యులకు కలెక్టర్ వివరించారు.జిల్లాలో మల్టీపర్పస్ వర్కర్లకు, పారిశుద్ధ్య కార్మికులకు అందజేస్తున్న రక్షణ కవచాలు,బీమా సౌకర్యం తదితర విషయాలను గురించి సభ్యులతో చర్చించారు.రాజస్థాన్ బృందం సభ్యుల్లో స్వచ్ఛభారత్ మిషన్ రాజస్థాన్ డైరెక్టర్ సాలోని కెంకా,గంగానగర్ జెడ్పీసీఈవో గిరిధర్,బర్మార్ జెడ్పి సీఈవో రవికుమార్, ఎస్బిఎం బ్యాంక్ డైరెక్టర్ మురళి లాల్ శర్మ, ఈఈ రాజేష్ కుమార్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, రూరల్ వాటర్ సప్లై, పంచాయతీరాజ్, అధికారులు పాల్గొన్నారు.



## గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్‌గా వంగల లక్ష్మారెడ్డి

తిమ్మాపూర్,జనవరి21(వాయిస్ టుడే):గన్నేరువరం మండల ఉప సర్పంచుల ఫోరం చైర్మన్ గా వంగల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల?ండీ కాలనీలో ఎంఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉప సర్పంచుల సమావేశంలో గుండ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ వంగల లక్ష్మారెడ్డిని మండల ఉప సర్పంచుల చైర్మన్ గా ఎన్నుకున్నారు.మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా,మెజార్టీ సంఖ్యలో 10 గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో గుండ్లపల్లి ఉపసర్పంచ్ వి.జ్యోతి, చీమలకుంటపల్లి ఉప సర్పంచ్ జి. ప్రవళిక,పీచుపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి,గోపాల్ పూర్ ఉపసర్పంచ్ బి.శంకర్, మాదాపూర్ ఉపసర్పంచ్ కే అనిత, యాస్వాడ ఉపసర్పంచ్ జి. భాగ్యలక్ష్మి,చాకలివానిపల్లె ఉప సర్పంచ్ కె.సంపత్, కాసింపేట్ ఉప సర్పంచ్ ఐలయ్య,గుండ్లపల్లి ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి,జంగపల్లి ఉప సర్పంచ్ ప్రభాకర్ ఉన్నారు.అనంతరం మర్యాదపూర్వకంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిశారు.ఈ సందర్భంగా మండల ఉపసర్పంచ్ ల ఫోరం చైర్మన్ వంగల లక్ష్మా రెడ్డితోపాటు ఉప సర్పంచులను ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సన్మానించారు.